ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండను ముందుంచుతా

ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో మంత్రి కోమటిరెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి

నల్లగొండ రూరల్ /తిప్పర్తి, మార్చి 24: ధాన్యం కొనుగోళ్లలో నల్లగొండ జిల్లా ను రాష్ట్రం లోనే మొదటి స్థానంలో ఉంచుతానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. సన్న ధాన్యానికి ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం దిగుమతిలో మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మిల్లులను సీజ్ చేయాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లను పర్యవేక్షించేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేశ్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఎస్ఓ హరీశ్, డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, డీసీఓ పత్యానాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, ఆర్డీఓ వై.అశోకర్‌రెడ్డి, పీఏసీఎస్ సీఈఓ కంచర్ల అనంతరెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

చిట్యాల : కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఇమ్మడి శ్రవణ్‌కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చిట్యాలలో శ్రవణ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.2లక్షల ఆర్థిక సాయం అందించారు.

గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యేయం

● ఎమ్మెల్యే వేముల వీరేశం

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, మార్చి 24 : గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించి వాటిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని పామనుగుండ్ల గ్రామంలో రూ.15 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులా మాధవరెడ్డి, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకట మ్మాసాగర్, డైరెక్టర్లు బండారు కృష్ణ, గుండు పరమేశ్, పంచాయతీ కార్యదర్శి జయసుధ, నాయకులు పాల్గొన్నారు.

వేములపల్లి పీఏసీఎస్‌కు ఎఫ్టీఓ గుర్తింపు

● పీఏసీఎస్ చైర్మన్ రాములుయాదవ్

వేములపల్లి, మార్చి 24: వేములపల్లి సహకార సంఘం ఎఫ్టీఓ సంఘంగా గుర్తింపు పొందిందని పీఏసీఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ తెలిపారు. సోమవారం సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. 750 నుంచి 1500 మంది రైతులు సంఘంలో రూ.1000 చెల్లించి సభ్యత్వం తీసుకోవడం ద్వారా సంఘం అభివృద్ధి చెందడంతో పాటు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.3కోట్ల వరకు రుణం పొందవచ్చని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో సభ్యులు బోయినపల్లి రవీందర్‌రావు, వల్లపుదాసు పద్మ, మాలి శంకర్‌రెడ్డి, నారాయణ, శ్రీలత, చిర్ర సాంబయ్య, బట్టు మాధవరెడ్డి, బనావత్ బాలూనాయక్, మల్లికంటి పాపయ్య పాల్గొన్నారు.

నేను తప్ప చేయలేదు.. పరీక్షలు రాయనీయండి

అధికారులకు బాధిత బాలిక వినతి

శాలిగౌరారం మార్చి 24 : ''నేను ఏతప్పు చేయలేదు.. దయచేసి అధికారులు నాకు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలి'' అంటూ వేడుకుంటున్నది మండల కేంద్రానికి చెందిన పదో తరగతి విద్యార్థిని బల్లెం ఝాన్సీలక్ష్మి. ఆమె నకిరేకల్ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. ఈ నెల 21న ప్రారంభమైన పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఆమెకు నకిరేకల్ పట్టణంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో సెంటర్ పడింది. మొదటి రోజు తెలుగు పేపర్ లీకైన ఘటనలో అధికారులు ఆమెను బాధ్యురాలిని చేస్తూ డిబార్ చేశారు. దాంతో తాను పరీక్షలు రాయలేక తీవ్ర మనో వేదనకు గురవుతున్నట్లు తెపింది. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాను పరీక్ష పత్రం తీసుకొని ప్రశ్నలు చదువుకుంటున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తి తాను కూర్చున్న చోట ఉన్న కిటికీ నుంచి తొంగి చూసి ప్రశ్నపత్రం చూపమన్నాడని, అందుకు తాను నిరాకరించగా ప్రశ్నపత్రాన్ని అతడి సెల్‌ఫోన్‌లో ఫొటో తీసుకొని వెళ్లాడని తెలిపింది. పోలీసులు నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించిన సమయంలోనూ తనకు ఏమీ తెలియదనే చెప్పానని వివరించింది. నీకేమీ కాదని హామీ ఇచ్చిన అధికారులు మరుసటి రోజు హిందీ పరీక్ష రాసేందుకు తాను సెంటర్‌కు వెళ్లగా తెల్ల కాగితంపై సంతకం పెట్టించుకొని తనను ఇంటికి పంపించేశారని విలపిస్తూ చెప్పింది. పేపర్ లీకేజీ ఘటనతో తనకు సంబంధం లేదని, అధికారులు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరింది.

సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలి

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్‌రెడ్డి

మునుగోడు, మార్చి 24 : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న సంక్షేమ బోర్డు నేడు సమస్యల నిలయంగా మారిందన్నారు. మెడికల్ చెకప్‌ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడీపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సభలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు చాపల శ్రీను, మండల కార్యదర్శి దుబ్బ వెంకన్న, కార్యదర్శి బెల్లం శివయ్య, సంఘం నాయకులు ఈద యాద య్య, నరసింహ, కృష్ణయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

లింక్ డాక్యుమెంట్ పోయినవి
రావుల అంజమ్మ, W/o. లింగయ్య, R/o.ఊట్కూరు, మం॥శాలిగౌరారం, నల్లగొండ జిల్లా అను పేరుగల ప్లాటు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.3282/2013 సూర్యాపేట పాత బస్టాండ్ నుండి బాలెంలకు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు సంప్రదించగలరు.
సెల్: 7989983583

NAME CHANGE
I, DEVARAPALLY ANITHA, W/o. DEVARAPALLY MOHAN REDDY (OLD NAME) R/o. H.No.1-30 SURARAM VILLAGE, RAMANNAPET MANDAL YADADRI BHONGIRI DISTRICT, TELANGANA STATE, 508113 I HAVE CHANGED MY NAME AS BHIMIDI ANITHA, W/o. DEVARAPALLY MOHAN REDDY (NEW NAME).

లింక్ డాక్యుమెంట్ పోయినవి
ఆవుదొడ్డి గంగమ్మ, D/o. లింగయ్య లేటు, R/o.ఆరెగూడెం, సూర్యాపేట మం॥, సూర్యాపేట జిల్లా అను పేరుగల ప్లాటు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.3282/2013 సూర్యాపేట పాత బస్టాండ్ నుండి బాలెంలకు వెళ్తుండగా మార్గమాధ్యలో పోయినది. దొరికినవారు సంప్రదించగలరు
సెల్: 7989983583

పేరు మార్పు
బుగ్గ లింగస్వామి, S/o. నరసింహ నా కుమార్తె అయిన బుగ్గపూర్ణి 13 సంవత్సరాలు అర్హత 8వ తరగతి విద్యార్థి R/o. H.No.17-63, గ్రా॥నారాయణగిరి, మం॥భూదాన్‌పోచంపల్లి, యాదాద్రి భువనగిరి జిల్లా, నేను నా కుమార్తె పేరుని బుగ్గ లాస్యప్రియగా మార్పు చేయడమైనదని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | రామన్నపేట : 9182777638

దోషులకు శిక్ష పడేలా పీపీలు కృషి చేయాలి

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

పీపీని సన్మానిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, మార్చి 24: తప్పు చేసిన దోషులకు శిక్ష పడేలా కృషి చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో పీపీలను సన్మానించిన అనంతరం మాట్లాడారు. ప్రతి కేసు తుది దశలో సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా చేయటంలో సంబంధిత పోలీస్టేషన్ అధికారులతో పాటు కోర్టు డ్యూటీ సిబ్బందికి కూడా బాధ్యత ఉంటుందని తెలిపారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడితే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, దాంతో పాటు పోలీస్ శాఖపై గౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. గడిచిన కాలంలో జిల్లా వ్యాప్తంగా ఒకరికి ఉరి శిక్ష పడగా 17 మందికి జీవిత ఖైదు పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఆయన అభినందించి ప్రశంశా పత్రాలు అందించారు. కార్యక్రమంలో నల్లగొండ, మిర్యాలగూడ డీఎస్పీలు శివరామ్‌రెడ్డి, రాజశేఖర్ రాజు, పీపీలు శ్రీవాణి, అఖిల, వెంకటేశ్వర్లు, జవహర్‌లాల్, రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

స్థానిక డీపీవోలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని బాదితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 30మంది బాధితులు రాగా ఎస్పీ వారి నుంచి వినతులు స్వీకరించి త్వరలోనే పరిష్కరించే విదంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం వాటిని స్థానిక పోలీస్ స్టేషన్లకు బదలాయించారు.

పది పరీక్షకు158 మంది గైర్హాజరు

రామగిరి, మార్చి 24: జిల్లా వ్యాప్తంగా సోమవారం జరిగిన పదవ తరగతి ఇంగ్లిష్ పరీక్షకు 158మంది గైర్హాజరైనట్లు డీఈఓ భిక్షపతి తెలిపారు. పరీక్షలకు 18,679 మంది హాజరు కావాల్సి ఉండగా 18,521 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఐదు పరీక్ష కేంద్రాలను డీఈఓ తనిఖీ చేయగా మిగతా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేసినట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి పోరుబాట

నార్కట్‌పల్లి, మార్చి 24 : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికే సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25న తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతున్నట్లు చెప్పారు. సమావేశంలో నాయకులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఐలయ్య పాల్గొన్నారు.

మీసేవా కేంద్రాలపై చర్యలుతీసుకోలి

నకిరేకల్, మార్చి 24 : అధిక చార్జీలు వసూలు చేస్తున్న నకిరేకల్ పట్టణంలోని మీసేవా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్ష నాయకులు సోమవారం తాసీల్దార్ జమీరొద్దీన్‌కు వినతిపత్రం అందించారు. వివిధ పార్టీల నాయకులు పల్స శ్రీనివాస్, యాతాకుల అంజయ్య, కాన్నిరాం, జమదగ్ని, సైదులు, అంజయ్య, వేణు, నాగరాజు, రవి, పాల్గొన్నారు.

భార్య మందలించిందని.. ఇంట్లోంచి వెళ్లిపోయిన భర్త

మిర్యాలగూడ రూరల్, మార్చి 24 : మద్యం సేవించి ఇంటికొచ్చిన భర్తను భార్య మందలించడంతో ఇంట్లోంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు. రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం.. అవంతీపురం గ్రామానికి చెందిన పర్వతం రమణ ఈ నెల 18న రాత్రి మద్యం సేవించి ఇంటికి రాగా భార్య యశోద మందలించింది. దాంతో రాత్రి 12 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి పోయాడు. అతడి కోసం బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుర్రంపోడు,మార్చి 24: మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల నాగిరెడ్డి (39) ఆర్థిక ఇబ్బందులతో ఆదివారం గడ్డి మందు తాగాడు. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు.

పేదలకు ఇండ్లస్థలాలు ఇవ్వాలని వినతి

హాలియా : అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు అవుతా సైదులు, నాయకులు రేబెల్లి వెంకటేశ్వర్లు, అంజి, శ్రీను, లింగయ్య, వెంకటమ్మ, రజిత పాల్గొన్నారు.

ముగిసిన క్లియో ప్రీమియర్ లీగ్ పోటీలు

విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 24: పట్టణంలోని క్లియో స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్లియో ప్రీమియ్ క్రికెట్ లీగ్ పోటీలు సోమవారం ముగిశాయి. ఫైనల్ మ్యాచ్‌లో యమర్జింగ్ మైగ్రేషన్ లెవన్, సువర్ణ స్టార్స్ జట్లు పోటీపడగా యమర్జింగ్ మైగ్రేషన్ లెవన్ జట్టు విజేతగా నిలిచింది. విజేతలకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బహుమతులు అందించారు. కార్యక్రమంలో గుడిపాటి నవీన్, గుండా మల్లిఖార్జున్, ఎస్ఎస్‌వీ శర్మ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం : సీపీఎం

చిట్యాలలో ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

చిట్యాల, మార్చి 25 : ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, నాయకులు పానుగుళ్ల అచ్చాలు, కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, ఐతరాజు నర్సింహ, నరేశ్, లడే రాములు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

త్రిపురారం : గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తాసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తాసీల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి దైద శ్రీను, నాయకులు కొప్పు వెంకన్న, గోగుల ఇద్దయ్య, కె.భిక్షం పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు తిప్పన పరామర్శ

మిర్యాలగూడ రూరల్,మార్చి 24 : మండలంలోని కాల్వపల్లి గ్రామ మాజీ సర్పంచ్ నామా అలెగ్జాండర్ అనారోగ్యంతో బాధపడుతుండగా సోమవారం మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, పీఏసీఎస్ చైర్మన్ రామకృష్ణ, చౌగాని భిక్షంగౌడ్, మాజీ సర్పంచ్ జెట్టి లింగయ్య యాదవ్ ఉన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, మార్చి 24: ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన కెతావత్ శంకర్‌నాయక్ సోమవారం మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ నారాయణ్ అమిత్‌ను కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. వారి వెంట డీఏఓ శ్రీనివాస్‌శర్మ, తాసీల్దార్లు హరిబాబు, జవహర్‌లాల్, పుష్పలత, సురేశ్, ఎంపీడీఓ శేషగిరిశర్మ, ఏవో సైదానాయక్, నాయకులు ఉన్నారు.

50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు : ఏఓ

నకిరేకల్/కట్టంగూర్/శాలిగౌరారం/చిట్యాల/చండూరు, మార్చి 24 : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ఎమ్ఏఎమ్ 2024-25 పథకం ద్వారా 50 శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని నకిరేకల్, కట్టంగూర్,శాలిగౌరారం, చిట్యాల, చండూరు మండలాల వ్యవసాయ అధికారులు మహ్మద్ జానిమియా, గిరి ప్రసాద్,సౌమ్యశృతి, గిరిబాబు, వి.చంద్రిక సోమవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆసక్తిగల మహిళా రైతులు దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదారు పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్‌సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే), బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు జత చేసి ఈ నెల 26లోపు ఏఓ కార్యాలయంలో అందించాలని సూచించారు. మహిళల పేరు మీద పాస్‌బుక్ ఉన్న వారు మాత్రమే అర్హులని తెలిపారు.

ఇసుక రీచ్‌ను నిలిపివేయాలని తాటికోల్ గ్రామస్తుల వినతి

దేవరకొండరూరల్, మార్చి 24 : మండలోని తాటికోల్ గ్రామంలో ఇసుక రీచ్‌ను నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తాటికోల్ వాగు నుంచి ఇసుకను తోడడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి తాగు, సాగునీటి కొరత ఏర్పడుతుందన్నారు. వినతి పత్రం అందించిన వారిలో మాజీ సర్పంచ్ మారుపాకల నారయ్య, బొడ్డు లక్ష్మయ్య, బి.గోపాల్‌గౌడ్, పబ్బు సైదులు, పల్స కాటం గౌడ్, కనకాచారి, బాలయ్య, అంజయ్య, విజయ్, అశోక్, సురేశ్, హన్మంతు ఉన్నారు.

ఆస్తి పన్ను చెల్లించని భవనాలు సీజ్

మిర్యాలగూడ టౌన్, మార్చి 24: పట్టణంలో ఆస్తి పన్నులు బకాయి ఉన్న భవనాలను సోమవారం మున్సిపల్ అధికారులు సీజ్ చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ భార్గవ్ తండ్రి పేరున ఉన్న ఇంటికి రూ.89వేల పన్ను బకాయి ఉండడంతో అధికారులు రెడ్ నోటీసులు జారీ చేశారు. పన్ను బకాయి ఉన్న మినా మహిళా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలను మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి సమక్షంలో సీజ్ చేశారు. షాబునగర్‌లో రూ.89,200 బకాయి ఉన్న షాపునకు రెడ్ నోటీసు ఇచ్చారు. టీఎన్‌జీఓస్ దుకాణ సముదాయానికి తాళాలు వేశారు. మండల పరిషత్ కార్యాలయ ఆస్తిపన్ను రూ.50,71,096 బకాయి ఉండడంతో మున్సిపల్ అధికారులు నోటీసులు జారీ చేశారు.

షట్టర్ల బిగింపు పనులను త్వరగా పూర్తి చేయాలి : ఏఈ

శాలిగౌరారం, మార్చి 24 : శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే రామన్నపేట మండలం పల్లివాడ హెడ్‌వర్క్ వద్ద ఏర్పాటు చేస్తున్న షట్టర్ల బిగింపు పనులను త్వరగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ ఏఈ రాములు సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన పనులను పరిశీలించారు.

పద్మశాలీ యువజన సంఘం దేవరకొండ అధ్యక్షుడిగా సతీశ్

చందంపేట(దేవరకొండ), మార్చి 24 : పద్మశాలీ యువజన సంఘం దేవరకొండ పట్టణ అధ్యక్షుడిగా పగిడిమర్రి సతీశ్ ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలోని కోదండరామాలయంలో జరిగిన సంఘం సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సాయికుమార్, కోశాధికారిగా పున్న శివ, ఉపాధ్యక్షులుగా రాజేశ్, నాగేందర్, చరణ్, అంజి ఎన్నికయ్యారు.

ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించాలి : కలెక్టర్

నల్లగొండ, మార్చి 24: ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో భాగంగా ఆమె సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 100 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, డీఆర్వో అశోక్ రెడ్డి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ పాల్గొన్నారు.

దొంగలను త్వరలో పట్టుకుంటాం : ఏఎస్పీ

కొండమల్లేపల్లి, మార్చి 24 : మండల కేంద్రంలోని వాసవి బజార్‌లో రిటైర్డ్ లైబ్రేరియన్ వాసుదేవులు ఇంట్లో దొంగలు పడి బంగారం, నగదు చోరీ చేసినట్లు అందిన సమాచారం మేరకు ఏఎస్పీ మౌనిక, ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఏఎస్పీ దొంగతనం జరిగిన ఇంట్లో సోదాలు నిర్వహించగా చోరీ జరిగినట్లు భావించిన 35 తులాల బంగారం, కిలో వెండి, రూ.8 లక్షల నగదు ఇంట్లోనే లభించింది. అయితే ఇంకా పది తులాల బంగారం, రూ.4 లక్షలకు పైగా నగదు చోరీకి గురైనట్లు బాధిత కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. సీసీ పుటేజీ పరిశీలిస్తున్నామని, త్వరలోనే దొంగలను పట్టుకొంటామని ఏఎస్పీ తెలిపారు.

ఆక్రమణ దారుల నుంచి అటవీభూములను రక్షించాలని కలెక్టర్‌కు వినతి

దామరచర్ల, మార్చి 24: మండలంలోని రాజగట్టు బ్లాక్ పరిధిలో ఆక్రమణలకు గురౌతున్న అటవీభూములను కాపాడాలని కోరుతూ బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య, మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేశ్ సోమవారం నల్లగొండలో కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అటవీభూములను కొందరు రాత్రి వేళల్లో దర్జాగా కబ్జా చేస్తున్నారని, అయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వారి వెంట సైదానాయక్, రాజు, ప్రవీణ్, సువర్ణ ఉన్నారు.

కరెంటు కోతలతో అవస్థలు పడుతున్న ప్రజలు

● బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దస్రూనాయక్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

కొండమల్లేపల్లి, మార్చి 24 : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కరెంటు కోతల కారణంగా రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పదేండ్ల కేసీఆర్ పాలనలో రెప్పపాటు కూడా కరెంటు పోకుండా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రాత్రి పగలు తేడా లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నారని విమర్శించారు. మార్చిలోనే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రెండు నెలలు ఎలా ఉంటుందో అని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్